# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 4 సెప్టెంబర్ 2024 పేజీలు : 10


## అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు పజిల్స్ గేమ్స్ ఆడించాలి



★ కలెక్టర్ గౌతం పోట్రూ
★ అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)ః అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులు ఆడుకుంటూ నేర్చుకునేలా పజిల్ గేమ్స్, ఆటలు ఉండేలా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అంగన్ వాడీ టీచర్లను ఆదేశించారు. మిగతా 3లో

## రోడ్లు ఇలా..! ప్రయాణం ఎలా..?

▶▶ వర్షం ధాటికి పూర్తిగా పాడైన రోడ్లు ▶▶ అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి ▶▶ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న బీజేఎంసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డులో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ప్రధానంగా విఘ్నేశ్వర కాలనీలో రోడ్లు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. మిగతా 2లో

# నష్టపరిహారం చెల్లిస్తాం..

★ భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 10 వేలు అందజేస్తాం.. ★ తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఆసెప్టెంబర్ 03)ః భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకు గాను ఎకరాకు 10 వేలు అందజేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నీట మునిగిన పంటలను పర్యటించి పరిశీలించారు. ఈ పర్యటనలోకాసులాబాద్ చెరువు వాగుపై ఉన్న బ్రిడ్జిని, మల్ రెడ్డి గూడలో కూలిన ఇంటిని పరిశీలించారు, రామనాథ్ గూడ పల్లి లో నీటితో నిండిన రైల్వే అండర్ బ్రిడ్జిని, పొలాలకు వెళ్ళే రోడ్డును, వెలిచాల్ గ్రామంలో కూలిన ఇంటిని సభాపతి ప్రసాద్ కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తుఫాను ప్రభావంతో రెండు రోజులు కురిసిన వర్షాలకు రాష్ట్రం అల్లకల్లోలంగా మారింది. వికారాబాద్ జిల్లాలో తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో నష్టం జరిగిందన్నారు. మిగతా 3లో



## ప్రజలకు ఇబ్బందులు కలిగించే కంపెనీలపై చర్యలు తప్పవు

– మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ కంపెనీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 3)ః ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బందులు కలిగించే కంపెనీలపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని అంతారం గ్రామస్థుల ఫిర్యాదు మేరకు మంగళవారం మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ కంపెనీని ఎమ్మెల్యే కాలె యాదయ్య తనిఖీ చేశారు. గ్రామంలోని రైతులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంపెనీ వల్ల ఇబ్బందులతో పాటు దుర్వాసన వల్ల ఆనారోగ్యపాలవుతున్నామని, కంపెనీ నుంచి వ్యర్థాలతో పంటలు సరిగ్గా పండడం లేదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలు, దుర్వాసనతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బందులు కలిగించే కంపెనీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కంపెనీ నుంచి వ్యర్థాలు, దుర్వాసన రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



## మట్టి గణపతిని పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం...

★ వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్,తదితరులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్03)ః మట్టి గణపతి ని పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం పర్యావరణ విద్యా విభాగం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మట్టి గణపతులనే పూజిద్దాం అనే గోడ ప్రతిని జిల్లా కలెక్టరేట్ లో అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ..., పర్యావరణాన్ని పరి రక్షించడానికి మట్టి గణపతులనే పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే తయారు చేసిన గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మిగతా 3లో

# వరద నీటి కాలువ ఏర్పాటుకు బిల్డర్లు అధికారులకు సహకరించాలి : ఎమ్మెల్యే కాలే యాదయ్య

**- లాపాలమ విల్లాస్ లో నీరు నిండడంతో బిల్డర్లు, అధికారులతో సమావేశం - బిల్డర్లందరూ సహకరిస్తేనే శాశ్వత పరిష్కారం : ఆర్డీవో సాయిరాం - మొకిలా అభివృద్ధికి అందరూ సహకరించాలి : ఎంపీడీవో వెంకయ్య**





శంకర్పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3) ఇటీవల కురిసిన వర్షాలకు మోకిలా లాపాలమా విల్లాలోకి వరద నీరు చేరడంతో భవిష్యత్తులో నీరు రాకుండా ప్రణాళికాబద్ధంగా వరదనీటి కాలువను నిర్మించేందుకు బిల్డర్లు అధికారులకు సహకరించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో సాయిరాం సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలంలోని మోకిల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లాపలామ 212 విల్లాస్ లోకి నీరు చేరి విల్లా యజమానులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయంపై చేవెళ్ల ఆర్డీవో సాయిరాం అధ్యక్షతన మంగళవారం ఆయా శాఖల అధికారులు, బిల్డర్లు, విల్లాస్ అసోసియేట్ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఆర్డీవో సాయిరాం మాట్లాడుతూ బిల్డర్లు, విల్లాస్ యజమానులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, సామ్రాజ్యాల మాదిరిగా నిర్మించుకొని ఇబ్బందులు కలిగే విధంగా చూడరాదని సూచించారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గ్రామీణ ప్రాంతాలలో నివసించాలని రిటైర్డ్ అధికారులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు కుటుంబ సభ్యులతో ఇక్కడ ఉంటున్నారని, వారికి ఇబ్బందులు కలిగే విధంగా బిల్డర్లు తమ ఇష్టానుసారం కట్టడాలు కట్టవద్దని అన్నారు. బిల్డర్లు సహకరిస్తే హెచ్ఎండిఏ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో భవిష్యత్తులో కూడా వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ మోకిలలో మూడు చెరువులు ఉన్నట్లు గ్రామస్తులు, సంబంధిత అధికారులు చెబుతున్నారని, కానీ రెవెన్యూ రికార్డులలో మాత్రం నాళాలు లేవని, హెచ్ఎండిఏ అధికారులు విల్లాస్ లకు వెంచర్లకు అనుమతి ఇచ్చే ముందు, అదేవిధంగా ఇరిగేషన్ శాఖ అధికారులు నో అబ్జెక్షన్ ఇచ్చే ముందు కూడా అన్ని చూసుకొని ముందుకు సాగితే ఇలాంటి ఇబ్బందులు రావని, హెచ్ఎండిఏ ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో విల్లాస్ లో ఉండే యజమానులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పలువురు విల్లాల బిల్డర్లు అసోసియేషన్ అధ్యక్షులు హెచ్ఎండిఏ ఇరిగేషన్ అధికారులు ఈ విషయంపై పలు సూచనలు చేశారు. సుభిషి అధినేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విల్లా లో నివసించే వారికి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులతో కలిసి శాశ్వత పరిష్కారానికి తాము సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య , తాసిల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇరిగేషన్ డిఈ పరమేష్ ,ఏఈ రాధిక, ఎంపీ ఓ గిరిరాజ్, మోకి ల గ్రామ కార్యదర్శి ఎల్లయ్య పాల్గొన్నారు.

# యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో అకస్మాత్తుగా వాహనాల తనిఖీ

**- రాచకొండ మహేశ్వరం డీసీపీ సత్యనారాయణ, ఏ సి పి కెవిపి రాజు - భారీ ట్రాఫిక్ జామ్ - ప్రయాణికులకు అంతరాయం**





యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 03): రాచకొండ కమిషనరేట్ ఆదేశాల మేరకు మహేశ్వరం డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు ఆధ్వర్యంలో యాచారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అకస్మాత్తుగా వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... సాధారణంగా వాహనాలను తనిఖీ చేస్తుంటారు. కానీ పోలీసులు వాహనాలను పోలీస్ ఉన్నతాధికారులు తనిఖీ చేయడం కొద్దిసేపు చర్చనీయాంశంగా మారింది. మధ్యాహ్నం 3గంటల నుంచి 5 గంటల వరకు వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సరైన పత్రాలు లేకపోయినా, హెల్మెట్ ధరించలేక పోయిన ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన జరిమానా విధించారు. సాగర్ హైవే దారిలో వాహనాలను శ్రద్ధగా తనిఖీ చేయాలని సూచనలు చేశారు.

నేరగాళ్లపై త జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. తనిఖీల భాగంగా 15 మంది పోలీసులు పాల్గొన్నారు. మూడు గంటల యాచారం పోలీస్ స్టేషన్ నుండి యాచారం బస్టాండ్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్ జామ్ కావడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. వాహనదారులకు లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని లేనియెడల చట్టపరమైన చర్యలు ఉంటాయని వాహనదారులకు హెచ్చరించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సిఐ నరసింహారావు, ఎస్సై ఉయ్యాల మధు, తేజం రెడ్డి, సత్యనారాయణ, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ, శంకర్కొండ తాండల్లో రుణమాఫీ స్పెషల్ డ్రైవ్

**★రుణమాఫీ వర్తించని రైతుల నుండి ధృవపత్రాలు సేకరించిన ఏఓ శ్రీనివాస్**



ఆమనగల్లు, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 03): ఆమనగల్లు మండలం మేడిగడ్డతాండ, శంకర్కొండ తాండలలో మంగళవారం మండల వ్యవసాయాధికారి పి. శ్రీనివాస్గౌడ్ ఆధ్వర్యంలో రుణమాఫీ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతిల కార్యాలయాల ఎదుట రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాల మాఫీ వర్తించని రైతుల నుండి కుటుంబ నిర్ధారణకు అవసరమైన ధృవపత్రాలు సేకరించి ప్రభుత్వం ద్వారా రూపొందించిన ప్రత్యేక యాప్లో ఫోటోలు పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్గౌడ్, ఏఇఓలు భూదేవి, ప్రభావతి, నికిత, ఆయా తాండల రైతులు పాల్గొన్నారు.

## జంట జలాశయాలను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు**



గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 03) : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నగరంలోని జంట జలాశయాలు నిండుకోవడంతో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో కలిసి జలాశయాలను సందర్శించారు. వర్షాల నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలను గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏ క్షణమైనా హిమాయత్సాగర్ చెరువు గేట్లు ఎత్తే అవకాశం ఉందని తెలిపారు. గేట్లు ఎత్తే సమయంలో సైరన్ మోగించి అందరినీ అప్రమత్తం చేయాలన్నారు. దీంతో పాటు నది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ మేరకు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం కారణంగా ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అధికారులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం ఏర్పాటుచేసుకొని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్, రాజేంద్రనగర్ ఆర్డీవో, ముదిరాజ్ సంఘం చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బీజేఎంసీ మేయర్ మద్దెల లతా ప్రేమ్గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఇలా..! ప్రయాణం ఎలా..?

**మొదటిపేజీ తరువాయి...** ఈ విషయాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. బాధ్యత కలిగిన అధికారి నిర్లక్ష్యం తగదని అసహనం తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. తమ కాలనీ సమస్యలకు కే రాఫ్ అడ్రస్గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలో రోడ్ల సమస్య, మంచినీటి, దోమల సమస్యలు విపరీతంగా ఉన్నాయన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టకపోయినా ప్రతి సంవత్సరం సకాలంలో ఇంటి పనులను చెల్లిస్తున్నామని, అయినా కార్పొరేషన్ అధికారులు తమ కాలనీపై చిన్న చూపు చూస్తున్నారని మండిపడ్డారు. గత నెలలో డ్రైనేజీ పైపులైన్ల పనుల నిమిత్తం పూడికలు తీసిన కాంట్రాక్టర్లు రోడ్డును పునరుద్ధరించాల్సింది పోయి అలాగే వదిలేశారని ఆవేదన చెందారు. అప్పటి నుంచి ప్రతి రోజు కాలనీ రోడ్లపై నుంచి బయటకు వెళ్లాలన్నా, ఇంటికి రావాలన్న నరక యాతన పడుతున్నామని అన్నారు. ప్రతి రోజు సుమారు ఐదు మంది ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు అదుపు తప్పి బురదలో పడటం, ప్రమాదాలకు గురి కావడం పరిపాటిగా మారిందన్నారు. ప్రమాదాలను బట్టి చూస్తే స్థానికంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఇట్టే అర్థం చేసుకోవచ్చని స్థానికులు తెలుపుతున్నారు. కార్పోరేషన్ అధికారులు ఇప్పటికైనా స్పందించి విఘ్నేశ్వర కాలనీలోని రోడ్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల తమ కాలనీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

## ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ వెంటనే చేయాలి

**సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య డిమాండ్**



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 03): దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మనెంట్ చేయాలని , కనీసం 26, వేలు వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈ ఏ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, యాచారం మండలం విహెచ్పిసి అధికారి రాజ్యలక్ష్మి కి సిఐటి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పదిలక్షల మంది ఆశావర్కర్లు పనిచేస్తున్నారని గత 30 సంవత్సరాలు గా ఎన్ హెచ్ యం స్కీం లో భాగంగా పనిచేస్తున్నారని అనేక పనులు చేస్తూన్న ఆశాలను కేంద్ర ప్రభుత్వం నేటికీ గుర్తించడం లేదని 45,46 వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనాలు, పీఎఫ్ ఈఎస్ఐ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు ముక్తబాయి, స్వరూప, శోభ ,బాలమణి, నాగమణి, అలివేలు, స్వరూప రాణి, లక్ష్మి, సిఐటియు నాయకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

**ఆర్ ఐ రామకృష్ణకు వినతి పత్రం అందజేత**



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 03): తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు బోసుపల్లి వీరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంతం యాదగిరి రెడ్డి అన్నారు. మంగళవారం డాక్టరేట్ చిక్కుడు గుండాల ఆధ్వర్యంలో యాచారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... గత కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారు లందరికీ ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు దుగ్గని శ్యామల, అజయ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అద్వాన స్థితిలో రాకొండ ప్రభుత్వ పాఠశాల

- ఊడిపడుతున్న పెచ్చులు
- భయం గుప్పిట్లో విద్యార్థులు



రాకొండ మండల్ పరిషత్ పాఠశాల



వర్షానికి తడిసిన తరగతిగది



వర్షానికి పెచ్చులు ఊడుతున్న తరగతి గది

దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03): దోమమండల పరిధిలోని రాకొండ ప్రభు త్వ పాఠశాల విద్యార్థులు ప్రమాదపుటంచున చదువులు సాగిస్తున్నారు. పాతబడి పోయిన భవనాల గదుల్లో పెచ్చులూ డిపడుతుం డటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందోనని విద్యార్థులు, ఉపాధ్యా యులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తరగతి గదులు మరింతగా దెబ్బతిని ఉరుస్తున్నాయి. ఏళ్ల నాటి గదులు కావడంతో అన్నీ ప్రమాదరకంగా మారాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాకొండ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 48 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఏళ్ల క్రితం నిర్మించిన తరగతి గదులకు గతంలో మరమ్మతులు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది.గతంలో చేసిన పనులు తూతూ మంత్రంగా చేయడంతో మళ్లి ఇలాంటి పరిస్థితులు పునరావృతం అయ్యాయని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. వర్షం కురిస్తే చాలు ఉరుస్తు హెచ్చులూడి మీద పడుతున్నాయి. అన్ని గదులలో పైకప్పు దెబ్బతిని ఇనుప కమ్మీలు బయటపడ్డాయి. ఈ క్రమంలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు పాఠశాల గదులు ప్రమాదకర స్థాయికి చేరాయి. వర్షాలకు మరింతగా గదులు దెబ్బతిని పెచ్చులూడి పడడంతో ఎపుడు కూలిపోతాయే మోనని భయాందోళనలో ఉన్నారు. తరగతి గదుల్లో ఉరుస్తూ వర్షపు నీరు నిలుస్తోంది. చేసేది లేక ఈ గదులలోనే విద్యార్థులు చదువును కొనసాగించాల్సి వస్తోంది. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఎలాంటి ప్రమాదం జరక్క ముందే తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మరమ్మతులు లేదా కొత్త తరగతి గదులు నిర్మించే వరకు ఇతర ప్రభుత్వ భవనాలలోకి తాత్కాలికంగా పాఠశాలను మార్చకపోతే పెద్ద ప్రమాదం జరిగే ఆస్కారం ఉందని పలువురు చెబుతున్నారు.

**ప్రమాదం పొంచి ఉంది**
**: మజ్జిగ వెంకటయ్య**



ఉరుస్తున్న తరగతి గదుల కారణంగా పాఠశాల పెచ్చులు ఊడి పోతున్నాయి. పిల్లలు గదుల్లో ఉన్నపుడు వారిపై పడితే ఏం చేయలేని పరిస్థితి. అన్ని వసతులు కల్పించామని అధికారులు చెబుతారు కానీ మా గ్రామంలో పాఠశాల పరిస్థితి ధారుణంగా ఉంది.

# కసాయి తల్లి కడుపున బంగారు బిడ్డ

- కన్నబిడ్డను పొదల్లో వదిలేసిన కసాయి తల్లి
- తల్లి బిడ్డలకు దుస్తులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి



శిశువు తల్లితో మాట్లాడుతున్న సీడీపీఓ శారద



శిశువు తల్లికి, శిశుకు బట్టలు అందజేస్తున్న గౌడవెల్లి గ్రామం మాజీ సర్పంచ్ అప్పమ్మగారి జగన్ రెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 2) : సీడీపీఓ శారద, ఏఎన్ఎం లక్ష్మి, శిశువును ఆసుపత్రికి తీసుకువచ్చిన శివమ్మలు తెలిపిన వివరాలు ప్రకారం గౌడవెల్లి గ్రామంలో గల రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న చెట్ల పొదల్లో పిచ్చి మొక్కల మధ్య అప్పుడే జన్మించిన శిశువును తన తల్లి తులసి అనే మహిళ సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో గౌడవెల్లి గ్రామ పరిధిలో రైల్వేగేట్ సమీపంలోని ముళ్ల పొదల్లో బొడ్డుకూడ ఊడని ఆడ శిశువును పాలిథిన్ కవర్ లో చుట్టి పడేవేసినట్టు గుర్తించాడు. వెంటనే పక్కనే హొటల్ నిర్వహిస్తున్న శివమ్మకి విషయం చెప్పాడు. వారు గ్రామ పంచాయతీ కార్యదర్శి మైపాల్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆయన ఆశా కార్యకర్త, ఏఎన్ఎంను తీసుకుని హుటాహుటీనా ఘటనా స్థలికి వెళ్లాడు. అందరూ కలిసి ఆ శిశువును ముళ్ల పొదల్లో నుంచి జాగ్రత్తగా బయ టికి తీశారు. సరైన సమయంలో గ్రామస్తులు స్పందించడంతో మృతి చెందాల్సిన శిశువు లోకాన్ని చూడగల్గింది. ఈ దారుణ ఘటన మేడ్చల్ పోలీస్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో జరిగింది. గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో శిశువు తల, చెంపకు అంటుకున్న చీమలను తొలగించడంతో ప్రథమ చికిత్స అందించి, మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి మెరుగైన వైద్య చికిత్స కోసం తరలించి, ఏఎన్ఎం లక్ష్మి పోలీసులతో పాటు సీడీపీవో శారదకు సమాచారం అందించారు. సీడీపీవో శారద శిశువును ఆరోగ్య కేంద్రానికి తరలించే లోపే అక్కడికి చేరుకున్నారు. దీంతో వైద్యులు పాపకు తగిన వైద్యం అందించారు. 2.5 కిలోల బరువు ఉన్న ఆడబిడ్డ ఆరోగ్యంగా ఉంది.

**స్థానికుల సమాచారం మేరకు శిశువు తల్లిదండ్రుల గుర్తింపు :**

ముళ్ల పొదల్లో పురిటి శిశువును పడవేసిన ఘటనపై ఆరా తీయగా పలువురు స్థానికేతరులు కోళ్లఫారంలో కార్మికులుగా పని చేసే తులసి(18), సంతోష్ (17) గురించి పోలీసులకు సమాచారం అందించారు. వారిని పిలిపించి ప్రశ్నించడంతో తమ శిశువే అని ఒప్పుకున్నారు. నివాసం ఉన్న చోటనే ప్రసవించిన తులసి కొద్ది క్షణాల్లోనే ముళ్ల పొదలో పడవేసినట్టు స్థానికులు, పోలీసులు గుర్తించారు. తులసి భర్త సంతోష్ ను పోలీస్ స్టేషన్కు తరలించగా, తులసిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తీసుకెళ్లి తులసి తన బిడ్డకు పాలిచ్చేలా చర్యలు తీసుకున్న అనంతరం చిన్నారిని అమీర్ పేట్ లో ఉన్న శిశువిహార్ కు తరలించినట్లు సీడీపీఓ శారద తెలిపారు.

**నేనేమీ పాపం చేశానమ్మ...? ఆడపిల్లగా జన్మించడమే నాకు శాపమా...? తల్లి గర్భం నుంచి బయట ప్రపంచానికి వచ్చిన పది గంటలలోపే ఆడపిల్ల పుట్టిందనో, వచ్చిన అదృష్ట దేవతను సాకలేమన్న దౌర్భాగ్యంతోనో తెలియదు కానీ కడుపులో తొమ్మిది నెలలు మోసిన నన్ను పాలిథిన్ కవర్లో చుట్టి పైనుంచి వర్షం పడుతుంటే చెట్ల పొదల్లో పడేయాలని ఎలా మనసొప్పిందమ్మా నీకు... నన్ను పడేసే ముందు ఒక్కసారి వెచ్చని నీ పొత్తిళ్లలో పాలు తాగిపించాలని అనిపించలేదా అమ్మ నీకు...? నన్ను ఎవరు లేని అనాధగా మార్చేలా చేశావని ఆ పసికందుకు మాటలు వస్తే ఇలాగానే ప్రశ్నించేదేమో...!**

**తల్లి బిడ్డలకు దుస్తులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి :**

పై సమాచారం తెలుసుకున్న గౌడవెల్లి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నేత అప్పమ్మగా రి జగన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు సుదర్శ న్ రెడ్డిలు మేడ్చల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు చేరుకుని తల్లి బిడ్డలకు ప్రస్తుతం వర్షాకాలం కారణంగా తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం దుస్తులు, బ్లాంకెట్లను అందజేశారు.





### మట్టి గణపతిని పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం...



ఆర్అండ్‌బి ప్రత్యేక కార్యద ర్శి హరిచందనకు మట్టి వినాయకుడి ప్రతిమను అందజేస్తున్న దృశ్యం.

**మొదటిపేజీ తరువాయి...**



అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు మట్టి వినాయకుడి ప్రతిమను అందజేస్తున్న దృశ్యం.

ఉచిత మట్టి వినాయకులను పంపిణి బిసి సంక్షేమ అధికా రులతో కలిసి పంపిణి చేశా రు. ప్రతి ఒక్కరు మట్టి వినా యకులను పూజకు వినియో గించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చా రు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు శుభాకా ంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలని అన్నా రు. రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమం లో బిసి వెల్ఫేర్ అధికారి ఉపేందర్, పోల్యుషన్ కంట్రోల్ బోర్డు ఏఇఎస్ సురేష్, జనరల్ మేనేజర్ మహేశ్వర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లిస్తాం..

**మొదటిపేజీ తరువాయి...**

అదృష్టవశాత్తు వికారాబాద్ నియోజకవర్గంలో ఆస్థి, ప్రాణ నష్టం జరుగలేదన్నారు. వర్ష ప్రభావంతో కేవలం ఆరు ఇండ్లు కూలిపోయాయి. ప్రభుత్వ పరంగా కూలిపోయిన ఒక్కో ఇంటికి రూ. 3,200 లను అందిస్తామన్నారు. రామనాథగుడి పల్లి, మల్ రెడ్డి గూడ, గోవిందాపురం గ్రామాల పరిధిలో రైల్వే అండర్ బ్రిడ్జి మరియు పొలాలకు వెళ్ళే రోడ్లపై వర్షం నీరు నిల్వకుండా వాగులపై కత్వల సమస్యను రెండు మూడు నెలలలో పరిష్కరిస్తామన్నారు. భవిష్యత్తులో ప్రజలకు, రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాలకు దెబ్బతిన్న సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు.అదేవిధంగా రాష్ట్ర మంత్రులు కూడా వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటిస్తూ స్వయంగా సహాయక చర్యలలో పాల్గొంటున్నారు .రాష్ట్రంలో వర్షాలతో నష్టపోయిన ప్రజలను, రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ ఆర్ మనోజ్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, నాయకులు సుభాష్ గౌడ్, మహేందర్ రెడ్డి, సురేందర్, విట్టల్, రఘురాం రెడ్డి, మానేయ యాదవ్, ఏజాజ్ పటేల్, శ్రీనివాస్, విజయ్, ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు పజిల్స్ గేమ్స్ ఆడించాలి

మొదటిపేజీ తరువాయి...



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

మంగళవారం దుండిగల్, బహదూర్ పల్లిలోని అంగన్ వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా అంగన్ వాడీలను పరిశీలించి ఎంత మంది పిల్లలు ఉన్నారు, వారి ఎంత వయసు, బరువు ఉన్నారని టీచర్ ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. బలహీనంగా ఉన్న పిల్లల బరువు చూసి వారికి పౌష్టికాహారం తో పాటు దగ్గరగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించి వారికి అవసరమైన మందులు అందించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు అందించే ఆహారం, గుడ్లు కలెక్టర్ పరీక్షించారు. మెనూ చార్ట్ ప్రకారం పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు కలెక్టర్ కు పువ్వులు అందించి రైమ్స్ పాడి వినిపించారు. ఈ పర్యటనలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, సిడిపిఓ శారద, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య అందించడమే లక్ష్యం

### – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ – మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్ వితరణ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : ప్రభుత్వ పాఠశాల, కళాశాలలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తనకు వచ్చే ఎమ్మెల్యే వేతనం నుంచి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కంప్యూటర్‌తో పాటు కళాశాలలలో పని చేసే స్వీపర్, వాచ్‌మెన్‌లకు వేతనాలకు సంబంధించి రూ. 72వేల చెక్కులను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు చేతుల మీదుగా కళాశాల సిబ్బందికి అంధజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు అన్ని మౌళిక వసతులు కల్పించడంతో పాటు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులతోనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యతోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని ఆయన వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మాట్లాడుతూ.. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన ఎమ్మెల్యే వేతనం ద్వారా కళాశాలకు కంప్యూటర్, సిబ్బందికి వేతనాలను అంధించడం ఎంతో అభినందనీయమని ఆయన వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మంజుల, గ్రామస్థులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, సింగారం సుదర్శన్, కుమార్ గౌడ్, చంద్రశేఖర్, ముబారఖ్, శ్యామ్, అంబటి రాజు, వెంకటేశ్ గుప్త, మల్లేష్, బబ్లు, షబ్బీర్, ఉపాధ్యాయులు ప్రశాంత్, శ్రీశైలం, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండి ఆలయ హుండీకి రూ. 15.40లక్షల ఆదాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ శేఖర్ హాజరై హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గడిచిన 80 రోజులకు గాను అమ్మవారి ఆలయ హుండీకి భక్తుల నుండి 15లక్షల 40వేల 206 రూపాయల ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వాహాణాధికారిణి స్నేహలత వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక, ఉద్యోగులు భాస్కర్, అరుణ్, మాధారం యాదగిరిగౌడ్, బి.చంద్రయ్య, రాములు, శ్రీనివాస్, నర్సింహ్మా , మహేష్, పత్యానాయక్, కృష్ణయ్య, చారి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితికి రోడ్లన్నీ గుంతలు లేకుండా ఏర్పాట్లు చేయండి

### ★మీర్పేట్ కార్పొరేషన్ కమిషనర్ కు విజ్ఞప్తి ★ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 03): మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో గణేశ ఉత్సవాల నిర్వహణకు రోడ్లన్నీ గుంతలు లేకుండా ఏర్పాట్లు చేయాలని మీర్పేట్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి విజ్ఞప్తి చేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక చవితికి రోడ్లన్నీ గుంతలు లేకుండా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని 27 డివిజన్ కార్పొరేటర్ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి తో పాటు పలువురు నేతులతో కలిసి మీర్పేట్ కార్పొరేషన్ కమిషనర్, ఆరో చంద్రశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 7వ తేదీ గణేష్ పండగ సందర్భంగా రోడ్లన్నీ గుంతలు లేకుండా చూడాలని వినాయకుడికి చెట్లు కొమ్మలు తగలకుండా చెట్ల కొమ్మలు తీసివేయాలని అదేవిధంగా 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిమజ్జన సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే మంత్రాల చెరువు వద్ద భారీ క్రేన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అక్కడ భక్తులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్ సిస్టం ఏర్పాట్లు చేయాలని పర్యావరణ పరిరక్షణ సందర్భంగా చెరువులో ఎటువంటి పూలు పత్రి వేయకుండా మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేసి మరియు ట్రాక్టర్ లనిఅని అందుబాటులో ఉంచాలని అన్నారు. వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలం కూడా ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. కమిషనర్ అందుబాటులో లేని కారణంగా ఆర్వో చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కార్పొరేటర్ భీమరాజు, గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కీసర హరినాథ్ రెడ్డి, పల్లె జంగయ్య గౌడ్, తీగల సాయినాథరెడ్డి, బచనమోని నరసింహ యాదవ్, వలబోజు గోపీనాథ్ చారి, కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీశైలం యాదవ్, రామ్ గోపాల్, కార్తీక్, సాగర్ ,శంకర్ ,పాల్గొన్నారు. ఆర్వో వెంటనే స్పందించి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని బిక్షపతి చారి తెలిపారు.



# కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామ శివారులోగల కల్వర్టును షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. వరద నీరు వెళ్లకుండా కల్వర్టుకు అడ్డంగా గోడ నిర్మాణం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం స్థానిక నేతలతో కలిసి కల్వర్టుకు అడ్డంగా నిర్మించిన ప్రహారీ గోడకు సంబంధించి స్థానికులను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామ శివారులోని వీరమోని చెరువు నీటి ప్రవాహ కల్వర్టుకు అడ్డంగా చుట్టూ ప్రహారి గోడ నిర్మించడం సరికాదని అన్నారు. గ్రామానికి చెందిన పురాతన నీటి సహజ వనరులకు అడ్డంకులు సృష్టించవద్దని ఆయన తెలిపారు. ప్రహారీగోడకు సంబంధించి ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే పరిశీలించి, సహజ నీటి వనరులను కాపాడాలని అధికారులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. ఎవరైనా చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

# మహిళా రక్షణే షీ టీమ్ ప్రధాన లక్ష్యం

### ★ఆకతాయిల వేదింపులు, అత్యవసర సమయాల్లో 100 నెంబర్‌కు డయల్‌చేయాలి ★తాటిగడ్డతాండలో షీటీం అవగాహన ర్యాలీలో: షాద్‌నగర్ షీ టీం ఏఎస్ఐ గోపాల్‌రెడ్డి



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): సమాజంలో మహిళల పట్ల రోజురోజుకు ఆకతాయిల ఆగడాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మహిళా రక్షణకు షీటీంను ఏర్పాటుచేసినట్లు షాద్‌నగర్ షీటీం ఏఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. బాలికలు, యువతులు, మహిళలు కతాయిల వేదింపులు, అత్యవసర సమయంలో వెంటనే 100 నెంబర్‌కు డయల్‌చేయాలని ఫోన్ అందుబాటులో లేనప్పుడు సమీపంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాలని 100 నెంబర్‌కు డయల్‌చేయడం ద్వారా సత్వర రక్షణ పొందేందుకు వీలుంటుందని ఆయన వివరించారు. నందిగామ మండలం తాటిగడ్డతాండలో మంగళవారం షాద్‌నగర్ షీటీం ఏఎస్ఐ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మీ నమ్మకం మా భరోసా.. మీరు ఒంటరి వారు కాదు అనే నినాదంతో యువతీ, యువకులకు షీ టీం సేవల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన లేదా మరే ఇతర వేధింపుల వలన ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే వెంటనే నిర్భయంగా షీ టీంను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థినిలు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండ ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. షీటీం ను నేరుగా సంప్రదించలేని వారు 100 డయల్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. యువకులు గంజాయి, గుట్కా, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినచర్యలుతప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య,పోలీసు సిబ్బంది భార్గవి, సురేష్, కృష్ణ , యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 03): ఆశావర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...సోమవారం మండలంలోని కందుకూరు,రాచులూరు, లేమూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులకు ఆశావర్కర్లు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆశా వర్కర్ల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవతితల్లి ప్రేమ చూపుతుందని ఆవేదన చెందారు. అనేక సర్వేల పేరుతో పనిభారం పెంచారు కానీ వేతనం ఇవ్వడం మరిచారని పేర్కొన్నారు.ఇప్పటికైన ప్రభుత్వాలు కళ్లు తె రిచి న్యాయమైన డిమాండ్లు అయిన ప్రతి నెల 26 వేల వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్య కల్పించాలన్నారు. గతలో చలో హైద్రాబాద్ సందర్భంగా కమీషనర్ హామి ఇచ్చారని, నేటి కార్యరూపం దాల్చలేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల సంఘం జిల్లా నాయకురాలు సరస్వతి, లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి,జయసుధ, శ్రీలక్ష్మి, అఫ్రోజ్, ముంతాజ్ బేగం, అశ్విని, అండాలు, అనిత, సుశీల, రాధిక, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు కీలకం.... సిఐ గురువారెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):నేరాల నియంత్రణ, కేసులు ఛేధనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి అన్నారు. మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో సింఘానియా ఫుడ్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని ప్రాంతాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ముందుకు రావాలని, స్వీయ రక్షణ కోసం తమ ప్రాంతాలలో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, సింఘానియా ఫుడ్ కంపెనీ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.



## నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని
# తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ పాల్వాన్ కుమార్


నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ఓ పాల్వాన్ కుమార్

నవాబుపేట్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్03):నవాబు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను, పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది రోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫార్మసీ స్టోర్ లోని మందులను, లాబరేటరీని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశా డే మీటింగ్ లో ఆశ వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ..., ప్రజలకు అంటువ్యాధుల గురించి, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని, గర్భవతులకు అన్ని రకాల పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని, జిల్లా ఆసుపత్రిలో గాని చేయించాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి

- కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ అన్వేష్ రెడ్డి.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):వినాయక చవితి ఉత్సవాలను అందరం కలిసికట్టుగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకుందామని కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి పేరొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు,హిందూ ఉత్సవ కమిటీ, వినాయక మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ... వినాయకులను ప్రతిష్ఠించే మండప నిర్వహకులు చవితి నిమజ్జనం రోజున నిబంధనలు పాటించాలన్నారు.ఎలాంటి వివాదాలు,ఘర్షణకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలన్నారు. అన్ని వర్గాలకు అందరు సహకరించి ఐక్యమత్యాన్ని చాటాలన్నారు. ఏదైనా సమాచారం ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కుల్కచర్ల,చౌడాపూర్ మండలాల ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ సేవలో తాండూరు మార్కెట్ కమిటి ఛైర్మన్ బాల్ రెడ్డి

- అన్నీ దానాల కన్నా అన్నదానం గొప్పది
- మార్కెట్ కమిటి ఛైర్మన్ బాల్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03): అన్నీ దానాలకన్న అన్నదానం మహా గొప్పదని ప్రతి ఒక్కరూ సేవ కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు రావాలని తాండూరు మార్కెట్ కమిటి ఛైర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు. శ్రావణ మాసం ముగింపు సందర్భంగా మంగళవారం నాడు తాండూరు టౌన్ లో నీ సాయి పూర్ లో గల హనుమాన్ ఆలయంలో తాన సతీమణి ఇన శ్రీమతి నీరజ తో కలిసి బాల్ రెడ్డి అన్నా దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ అన్నా దానం చేయడానికి ముందుకు రావాలి అని అన్నారు. ఎంతో ఇష్టంతో అన్నదానం లో చాల మంది పాల్గొనడం సంతోషం కలిగించే విషయం అని ఆయన పేర్కొన్నారు. ఇక్కడకు వచ్చిన వారు ముందుగా ఆంజనేయ స్వామి వారినీ దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందుకొని అన్నదానంలో పాల్గొన్నారు.


అన్నదానం చెస్తున్న బాల్ రెడ్డి

ఇక్కడికి వచ్చిన వారికి ఛైర్మన్ బాల్ రెడ్డి తాన సతీమణి అయిన నీరజ బాల్ రెడ్డి తో కలిసి అన్నదానం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# తాగు నీటి విషయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- కొత్త నీటితో కలుషితంకు ఆస్కారం
- కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):

తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తాగు నీటి విషయం లొ ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి పేర్కొన్నారు. కొన్ని రోజుల నుండి భారీగా కురుస్తున్న వర్షాలతో కలుషం కు ఆస్కారం ఉంటుంది అని అందుకు గాను జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆయన అన్నారు. పట్టణ సమీపంలోని మల్రెడ్డి పల్లీ దగ్గర ఉన్న చెరువును మంగళవారం నాడు శానిటేషన్ సిబ్బందితో కలిసి సందర్శించారు చెరువు పరిసర ప్రాంతాలను ఆయన చూసారు. కొత్త నీరు పెద్ద ఎత్తున చేరడంతో కలుషితం కు ఆస్కారం ఉంటుంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని కాచి వడబోసిన తర్వాత తాగడం మేలు అని అన్నారు చెరువుల్లో వాగుల్లో నీరు కలుషము కాకుండా చూచే బాధ్యత అందరిపై ఉందన్నారు ఈ వినాయక చవితి లో మట్టి గణపతులను కూర్చో బెట్టాలని ఆయన కోరారు. ఇది అందరికీ ఎంతో శ్రేయస్కరం అని కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి పేర్కొన్నారు కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య , సిబ్బంది ఉన్నారు.


చెరువును సందర్శించిన కమిషనర్

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్03): 2024-25 విద్యా సంవత్సరానికి గానూ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలల వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన యస్.సి., ఎస్.టి., బి.సి. - మైనారిటీ విద్యార్థిని/విద్యార్థులు (ఫ్రెష్ మరియు రెన్యువల్) కు గానూ పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 100% పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం (ఫ్రెష్ మరియు రెన్యువల్) ఆన్ లైన్ లో దరఖాస్తు నమోదు చేసుకొనుటకు తేది. 03/09/2024 నుండి 31/12/2024 వరకు గడువు కలదని, అదే విధంగా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థిని/విద్యార్థుల ఉపకార వేతనాల నమోదు ప్రక్రియ 100% జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థిని/విద్యార్థుల యొక్క బ్యాంకు అకౌంట్ వివరములు తప్పని సరిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు.ఈ విషయాన్ని అందరూ గమనించి విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అదే విధంగా పెండింగ్ లో ఉన్న 2022-23 మరియు 2023-24 విద్యా సంవత్సరముల పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వికారాబాద్ జిల్లా కార్యాలయంలో త్వరగా సమర్పించాలని కోరారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

- నూతన టెక్నాలజీతో (సీఈఐఆర్)

సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్ఐ శంకర్



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03): మండలం పరిధిలోని నూతన సాంకేతిక పరిజ్ఞానం (సీఈఐఆర్) తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో యాలాల పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండలంలోని ఎస్ వేణు ఎన్కేపల్లి,కుర్వ మల్లేష్ గోరేపల్లి తమ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక యాలాల పోలీసులను ఆశ్రయించి ఎవరికి వారు తమ ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేశారు. వేర్వేరుగా కేసులు నమోదు చేసిన పోలీసులు సెంట్రల్ ఎక్విపమెంట్ ఐడెంటింటీ రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన ఇద్దరికీ సెల్‌ఫోన్లను వెతికి పట్టుకున్నారు.ఈక్రమంలో ఎస్ఐ శంకర్ బాధితులను మంగళవారం పోలీసస్టేషన్‌కు పిలిపించి ఫోన్లను స్వయంగా అందజేశారు.

# అంజన్న సేవలో ఆర్బీఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి

- భక్తి శ్రద్ధలతో శ్రావణ మాసం ముగింపు కార్యక్రమం


స్వామి వారిని దర్శించుకుంటున్న దృశ్యం.

యాలాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): మండలం పరిధిలోని బెన్నూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శ్రావణ మాసం ముగింపు కార్యక్రమం సందర్బంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాన్ని, అన్నదాన కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక వ్యాపార వేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి స్వామీ వారి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గురురాజు జోషి వారి మిత్ర బృందం బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శరణు, వికాస్ జోషి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాసిరకంగా అందుగుల రైతువేదిక నిర్మాణం

- ఆదరబాదర పైకప్పు పనులు పూర్తిచేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్
- రూ.22 లక్షల నిధులతో నిర్మించినా.. రైతులకు ఉపయోగపడని వైనం
- ఈదురుగాలులకు పైకప్పు రేకులు ఊడిపడి రెండు నెలలు గడుస్తున్నా..పట్టించుకోని తీరు
- చేసేది లేక గ్రామపంచాయతిలోనే రైతులకు సేవలందిస్తున్న ఏఈఓ
- ఈనెల 5న అందుగులలో రైతురుణమాఫీపై స్పెషల్ డ్రైవ్






మాడ్గుల, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 03): రైతులకు వ్యవసాయశాఖ సేవలను చేరువచేసేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలో వ్యవసాయ క్లస్టర్లలో 7 రైతువేదికలు నిర్మించారు. వ్యవసాయశాఖ, జాతీయ ఉపాధిహామి పథకం సంయుక్త నిధులు సుమారు 22 లక్షల రూపాయలతో పూర్తిచేసిన ఈ రైతువేదికల్లో అందుగుల గ్రామంలో నిర్మించిన రైతువేదిక భవనం గోడలతో పాటు పైకప్పు సైతం నాసిరకంగా నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలోని మాడ్గుల, కొల్కులపల్లి , నాగిల్ల, కలకొండ, ఇర్విన్, బ్రాహ్మణపల్లి వ్యవసాయ క్లస్టర్లలో నిర్మించిన రైతువేదికలు బాగానే ఉన్నా... ఒక్క అందుగుల రైతువేదికను మాత్రం సదరు నిర్మాణ కాంట్రాక్టర్ ఆదర బాదరగా పూర్తిచేసి బిల్లులు తీసుకొని చేతులు దులుపుకోవడంతో చిన్నపాటి ఈదురుగాలులకే తమ గ్రామ రైతువేదిక పైకప్పు రేకులు ఎగిరి కిందపడ్డాయని స్థానికులు విమర్శిస్తున్నారు. దీంతో రైతులకు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు అందించాల్సిన క్లస్టర్ ఏఈఓలు గత రెండునెలలుగా దెబ్బతిన్న రైతువేదిక నుండి కాకుండ స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలోనే అందుబాటులో ఉంటున్నారు. రైతువేదిక పైకప్పు దెబ్బతిని రెండు నెలలుగా ఇటు ఏఈఓలు, అటు క్లస్టర్ పరిధిలోని వివధ గ్రామాలు, తాండాల రైతులు ఇబ్బందులు పడుతున్నా నిర్మాణ కాంట్రాక్టర్‌చే తిరిగి మరమ్మత్తులు చేయించడంలో సంబంధితశాఖ అధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నట్లు అందుగులతో పాటు క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాలు, తాండాల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈదురుగాలులకు దెబ్బతిన్న అందుగుల రైతువేదిక పైకప్పుతో పాటు గోడలకు వెంటనే మరమ్మత్తు చేపట్టి రైతులకు అందుబాటులోకి తెచ్చేలా వ్యవసాయశాఖ జిల్లా ఉన్నతాధికారులు చొరవచూపాలని స్థానికులు కోరుతున్నారు.



**వెంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టేలా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం : కొప్పుల శేఖర్‌గౌడ్ – కాంగ్రెస్ నేత, అందుగుల**

మాడ్గుల మండలంలోని 7 క్లస్టర్లలో 6 రైతువేదికలు బాగానే ఉన్నప్పటికి అందుగుల గ్రామంలో రైతువేదిక నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతాప్రమాణాలు పాటించకపోవడం వల్లనే భవన పైకప్పు రేకులు ఈదురుగాలులకు ఎగిరిపడ్డాయి. పైకప్పు రేకులు కిందపడి నెలలు గడుస్తున్నా నేటికి నిర్మాణ కాంట్రాక్టర్ మరమ్మత్తు చర్యలు ఎందుకు చేపట్టడం లేదో అర్థం కావడం లేదు.మారుమూల గ్రామీణ రైతుల సమస్యలను పరిష్కరించడంలో అధికారయంత్రాంగం సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. దెబ్బతిన్న రైతువేదిక భవన పైకప్పుకు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సంబంధితశాఖ అధికారులకు పలుమార్లు విన్నపిస్తున్నా అదిగో.. ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. వెంటనే రైతువేదికను వినియోగంలోకి తెచ్చేలా మరమ్మత్తు పనులు పూర్తిచేయించని పక్షంలో రైతులు, గ్రామస్థులతో కలిసి సమస్యను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్తాం

**జిల్లా వ్యవసాయాధికారికి నివేదించి మరమ్మత్తుకు చర్యలు చేపడ్తాం**

**అరుణకుమారి – మాడ్గుల వ్యవసాయాధికారిణి**



మాడ్గుల మండల వ్యవసాయాధికారిణిగా తాను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. అందుగుల రైతువేదిక పైకప్పు ధ్వంసమై రేకులు ఎగిరిపడ్డ విషయం స్థానికులు తన దృష్టికి తేవడం జరిగింది. రెండు రోజుల్లో రైతు రుణమాఫీ స్పెషల్ డ్రైవ్ ముగిసిన వెంటనే సమస్యను జిల్లా వ్యవసాయాధికారికి నివేదించి పైకప్పు రేకుల మరమ్మత్తుకు చర్యలు చేపడ్తాం.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వర రావు – షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఆయన పరామర్శించి వారి ఆర్యోగ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. దోమల, ఈగల ఉత్పత్తిని తగ్గించడానికి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా ఉంచుకోవాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్‌ల పరీక్షలకు సంబంధించి కిట్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. షాద్‌నగర్ డివిజన్‌లో మొత్తం తొమ్మిది డెంగ్యూ కేసులు నమోదైనట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన రక్త పరీక్షలు చేయించాలని, వారికి సరైన మందులు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీడిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె.శ్రీనివాసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవులున్నా.. లేకున్నా నిరంతరం ప్రజలతోనే : కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): పదవులున్నా లేకున్నా నిరంతరం ప్రజలతోనే ఉంటానని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో ప్రజలకు అంటువ్యాధులు ధరిచేరే ప్రమాదమున్నందున గ్రామంలోని అన్ని వార్డులల్లో తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు కడ్తాల్ మండల కేంద్రంలోని కాలనీలలో మంగళవారం పారిశుధ్య సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ మాజీ సర్పంచ్ పారిశుధ్య కార్మికుల వద్దకు చేరుకొని ప్రజారోగ్యానికి వారు చేస్తున్న కృషిని అభినందించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి పంచాయతీ సిబ్బంది విధి నిర్వాహణలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతూ ఎలాంటి అసౌకర్యం కలగకుండా కృషిచేస్తున్నట్లు వివరించారు. ప్రజలు కూడ తమ ఇండ్ల పరిసరాలను శుభ్రంగా వుంచుకోవడంతో పాటు ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వకుండ జాగ్రత్తలు పాటించి దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చొరవ

**– నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : నార్సింగి మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులను తరిమికొట్టేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య శాఖ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్‌చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులను తరిమికొట్టడం ఖాయమన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్, వైద్యాధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యోగేష్, మెడికల్ ఆఫీసర్, సిహెచ్ఓ, హెచ్ఓ, బీహెచ్ఎన్, హెల్త్ సూపర్ వైజర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, జవాన్లు తదిత రులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం మాయం

**– నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన దుడ్డు ఆకాష్**





గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : దేవాలయంలో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహం దొంగతనానికి గురైన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలోని కట్టమైసమ్మ ఆలయంలో కొలువుదీరిన అమ్మవారి విగ్రహం సోమవారం సాయంత్రం నుంచి కనిపించడం లేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాన్ని ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుడ్డు ఆకాష్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం నార్సింగి ఇన్‌స్పెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం సమీపంలో స్థానికులు ఆందోళన చేపట్టారు. అనంతరం దుడ్డు ఆకాష్ మాట్లాడుతూ.. దొంగతనానికి పాల్పడిన వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరామన్నారు.

## యువజన సంఘాలు సామాజిక సేవలో పాల్గొనాలి

★ వివేకనంద యువజన సంఘం ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 03): యువజన సంఘాలు సామాజిక సేవలో పాల్గొనాలని యువజన సంఘం పూర్వపు అధ్యక్షులు అమరవాది కృష్ణ గుప్త, ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామంలో వివేకనంద యువజన సంఘం ఏర్పాటు చేసి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ప్రస్తుత అధ్యక్షులు కళ్లెం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువజన సంఘం సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం పూర్వపు అధ్యక్షులు మాట్లాడుతూ... నాడు సంఘం ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. మునుముందు యువ త ఐకమత్యంతో సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పూర్వపు అధ్యక్షులు టంకరి శేఖర్‌రెడ్డి, కళ్ళెం రాజేందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, కొంతం మోహన్ రెడ్డి, కంటరి మోహన్‌రెడ్డి, జిట్ట రవిందర్‌రెడ్డి, సురసాని లక్ష్మారెడ్డి, కళ్లెం రవికాంత్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి, సురసాని భూమిరెడ్డి, కళ్లెం సుధాకర్‌రెడ్డి, కళ్లెం చెన్నారెడ్డి, రామ్‌రెడ్డి, సురసాని రవిందర్‌రెడ్డి, కొలను విఙ్ఞేశ్వర్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, కార్యక్రమంలో జిట్ట రాజేందర్‌రెడ్డి, ఎల్మటి జగన్‌రెడ్డి, కళ్లెం సురేందర్‌రెడ్డి, అమరవాది మనోహర్, శ్రీనివాస్, జాపాల రామ్‌చందర్, కటిక అరుణ్ లాల్, ఎల్మటి అశోక్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లోని 28 గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం

● ఆర్డినెన్సు జారీ చేసిన ప్రభుత్వం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని 28 గ్రామ పంచాయతీలను వాటి సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంభందించి ఈ నెల 2న (సెప్టెంబర్ 2న ) ఆర్డినెన్సును తీసుకువచ్చింది. జిల్లా అధికారుల ప్రతిపాదనలు, కాబినెట్ సబ్ కమిటీ సూచనల మేరకు, అలాగే, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్న తీసుకున్న తర్వాతనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.

**గ్రేటర్ పరిధిని విస్తరించే క్రమంలోః**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిని ఔటర్ రింగురోడ్డు పరిధి వరకు అలాగే దానిని ఆనుకుని ఉన్న గ్రామాలను జిహెచ్‌ఎంసి లో విలీనం చేయాలని ప్రభుత్వం కొన్ని రోజులుగా సమాలోచనలు చేస్తున్న విషయం తెలిసిందే.. నగర శివారు ప్రాంతంలో వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధికి అనుగుణంగా, తగిన పరిపాలనా నిర్మాణం, పట్టణ పరిపాలన సరళిని సూచించే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

**మేడ్చల్ జిల్లాలో మిగిలేవి 33 గ్రామాలే:**

ప్రభుత్వ నిర్ణయంతో మే డ్చల్ జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలలో 28 గ్రామాలు సమీప మున్సిపాలిటీల్లో విలీనం కానున్నాయి. దీనితో, ఇంకా 33 గ్రామాలు మాత్రమే జిల్లాలో మిగిలి పోతున్నాయి.

**మున్సిపాలిటీల్లో విలీన మౌతున్న గ్రామాల వివరాలు:**

జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల్లో విలీనమౌతున్న గ్రామ పంచాయతీల వివరాలు ఇలా ఉన్నాయి.

**మేడ్చల్ మునిసిపాలిటి :** మేడ్చల్ మండలంలోని పూడూరు, రాయిలాపూర్ గ్రామాలున్నాయి.

**దమ్మాయిగూడ మున్సిపాలిటీలో:** దమ్మాయి గూడ మున్సిపాలిటీలో కీసర, యాద్గార్పల్లి, అంకిరెడ్డి పల్లి, చీర్యాల, నర్సంపల్లి, తిమ్మాయపల్లి గ్రామాలు కలుస్తున్నాయి.

**నాగారం మున్సిపాలిటీలోః** నాగారం మున్సిపల్ లో బోగారం, గోధుమ కుంట, కరీం గూడ, రాంపల్లి దాయార గ్రామాలు కలుస్తున్నాయి.

**ఘట్కేసర మున్సిపాలిటీలో :** ఘట్కేసర్ మున్సిపాలిటీలో అంకుషాపూర్, ఔషాపూర్, మధారం, ఏదులాబాద్, ఘనపూర్, మర్పల్లి గూడ గ్రామాలు కలుస్తున్నాయి.

**గుండ్ల పోచం పల్లిలో:** అలాగే, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడ వెల్లి గ్రామాలు కలుస్తున్నాయి.

**తూముకుంట మున్సిపాలిటీలో :** అదేవిధంగా, తూముకుంట మున్సిపాలిటీలో శామీర్ పేట మండలంలోని శామీర్ పేట, బాబగూడా, బొమ్మారాసి పేట గ్రామాలు కలుస్తున్నాయి.

**జిల్లాలో మిగిలేవి 33 గ్రామాలే :** జిల్లాలో మొత్తం 61 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో, 28 గ్రామాలు మున్సిపాలిటీల్లో కలుస్తున్నాయి. దీనితో జిల్లాలో ఇంకా 33 గ్రామాలు మాత్రమే మిగిలి పోతున్నాయి. ఇందులో, మూడు చింతలపల్లి మండలంలో గ్రామాలు, శామీర్ పేట మండలంలో ....గ్రామాలు, మేడ్చల్ మండలంలో ...గ్రామాలు, కీసర మండలంలో ....గ్రామాలు ఉన్నాయి.

# కులమతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

● గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

● కరణ్ కోట్ ఎస్ఐ విట్టల్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ విఠల్‌రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 33 గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు యువకులు, గణేష్ మండపాల అధ్యక్షులు కార్యదర్శిలతో శాంతి సమావేశం మంగళవారం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసుల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆన్లైన్ ద్వారానైనా తీసుకోవాలని పేర్కొన్నారు. అంతే కాకుండా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలతోటి చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో వినాయకులను నిలబెడుతున్న స్థలాన్ని మరియు వారి యొక్క వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ తీసుకునే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. డీజే సౌండ్‌కు అనుమతులు లేవని ఎవరైనా రూల్స్‌కు విరుద్ధంగా కొనసాగించిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్దలు యువకులకు గణేష్ మండపాలు నిర్వహిస్తున్న వారికి సహాయక సహకారాలు అందించాలని సూచించారు. తాండూరు మండల ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు యువకులు యువత పాల్గొన్నారు.

# ఐక్యత, సోదర భావంతో పండగలు జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై జీవీ.సత్యనారాయణ

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 3): మతసామరస్యాన్ని కాపాడుతూ ఐక్యత, సోదరభావంతో ప్రజలు పండగలు జరుపుకోవాలని కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ అన్నారు. మంగళవారం కొడంగల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీ నాయకులు, నిర్వాహకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక ఉత్సవ కమిటీ నాయకులు, నిర్వాహకులు పోలీసులు సూచించిన సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

వినాయక మండపాల నిర్వాహణకు వివరాలు తెలియజేయాలన్నారు. వినాయకుడిని ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జన తేది, ఉత్సవ కమిటీ వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతులు లేవన్నారు. మండలంలోని అన్నీ గ్రామాల ప్రజలు వినాయక ఉత్సవాలకు సహకరించాలని కోరారు. మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, రాజకీయ పార్టీల నాయకులు కె.చంద్రప్ప, ఎస్‌బీ.గుల్షన్, నయీమ్, ఆసిఫ్‌ఖాన్, హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్, విద్యుత్, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

## నూతన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికై భూమి సర్వే



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03)ః పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికై భూమి సర్వే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పురుషోత్తం, గిర్దావరి సుదర్శన్, విద్యుత్ శాఖ ఏఈ కిషోర్,సర్వేయర్ ప్రవీణ్ కుమార్, అటవీ శాఖ అధికారి భీమ్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషారెడ్డి, మాజీ ఎంపీటీసీ లావణ్య నరసింహాచారి, మాజీ సర్పంచ్ సత్యమ్మ నర్సింలు, కృష్ణారెడ్డి, నీరటి శేఖర్, శివకుమార్ గౌడ్,గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

## జుంటుపల్లిలో భక్తి శ్రద్ధలతో శ్రాణవమాసం ముగింపు



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం ముగింపు ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు అన్నదానం నిర్వహించారు. పూజారి తమ్మలి అశోక్,స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో కోయిలకొండ భీములు, నారాయణరెడ్డి ,శరణయ్యగౌడ్ శాంతప్ప,టైలరి రాములు కాలనీ పెద్దలు కలిసి భజన సంకీర్తనలు వైభవంగా నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)ః
మండలం పరిధిలోని చెన్నారం గ్రామనికి చెందిన యాల్ల జ్యోతి అనారోగ్యంతో మృతి విషయం తెలుసుకొని తాండూర్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు భీంశెట్టి అనిల్ కుమార్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి గ్రామస్తులు చెన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.మల్లయ్య సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చెన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.మల్లయ్య వడ్ల పెద్ద నర్సిములు చారి, నాయకులు పకీరప్ప భీమప్ప నరసింహ తదితరులు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

## మద్యం సేవించి మామపై హత్య యత్నం

కీసర,మేజర్ న్యూస్:
మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి పిల్లనిచ్చిన మామతో గొడవపడి హత్య యత్నం చేశాడు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి సిఐ వెంకటయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...దమ్మాయిగూడ మున్సిపల్ కుందన్ పల్లి రామలింగేశ్వర కాలనీకి చెందిన పత్తి యాదగిరి సోమవారం రాత్రి తాగి ఉన్నాడు. రాత్రి 10:30 గంటల సమయంలో యాదగిరి తగిన మైకంలో నాగారంలోని తన మామ అశోక్ నివాసానికి వెళ్ళాడు. తగిన మైకంలో మామతో ఇప్పుడు ఎలాగైనా కట్నం డబ్బులు ఇవ్వాలని అశోక్ తో గొడవపడాడు. ఆనంతతం తనతో వెంట తెచ్చుకున్న పదునైన కట్టర్ తో అశోక్ పై దాడి చేసి కడుపులో పొడిచాడు. విషయం తెలుసుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలం పరిశీలించి హత్య యత్నంకు ప్రయత్నం చేసిన పత్తి యాదగిరి పై అటెంటు మర్డర్ కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

# అదుపు తప్పిన సిల్వర్ డేల్ స్కూల్ బస్సు

● డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిదని తల్లిదండ్రుల ఆరోపణ ● ఫిట్‌నెస్ లేని బస్సును సీజ్ చేసిన ఆర్టీవో అధికారులు ● చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు


అదుపుతప్పిన బస్సు


చికిత్స పొందుతున్న విద్యార్థిని

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 3)ః చేవెళ్ల పట్టణ కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో స్కూల్ బస్సు అదుపుతప్పి ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం మండలం లోని గుండాల, అల్లవాడ, పామెన,ఇక్కారెడ్డిగూడ, చన్‌వెల్లి, బస్తేపూర్ తదితర గ్రామాలకు చెందిన 60మంది విద్యార్థులను బస్సులో ఎక్కించుకుని చేవెళ్లలోని స్కూల్‌కు వస్తున్న సమయంలో డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ఇక్కారెడ్డిగూడ గ్రామ సమీపంలో బస్సు అదుపు తప్పడంతో కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఫిట్‌నెస్ లేని బస్సులు, ఎక్కువ మంది విద్యార్థులను ఎక్కించుకుని ఓవర్‌లోడ్, డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ప్రమాదం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. స్కూల్ యాజమాన్యం ప్రమాదస్థ లం వద్దకు రావాలని ఆందోళన చేపట్టారు. స్కూల్ ఫీజులు సక్రమంగా వసూల్ చేస్తున్న యాజమాన్యం ఫిట్‌నెస్‌లేని బస్సులు నడపడం ఏమిటని యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిట్‌నెస్ లేని బస్సులు, అనుభావం లేని డ్రైవర్లతో బస్సులు నడిపించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్కూల్ యాజమాన్యంపై ఆర్టీవో అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బస్సుప్రమాదంలో గాయపడ్డ విద్యార్థినీ చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు.విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో సీటీ స్కాన్ కోసం పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇలాంటి ఘటనలపై విద్యార్థి సంఘాలు నోరు మెదపకపోవడం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నించారు. చేవెళ్లలోని అన్ని పాఠశాలల బస్సులకు ఫిట్‌నెస్ ఉందో లేదో ఆర్టీవో అధికారులు తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు. ఫిట్‌నెస్ లేకపోవడంతో బస్సును ఆర్టీవో అధికారులు సీజ్ చేసిన చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.


ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

# వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం


వినాయక నవరాత్రుల ఉత్సాహ కమిటీతో సమావేశం.

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 03): ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండపాల ఉత్సవ కమిటీ సభ్యులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ తోట జంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండపాల ఉత్సవ కమిటీ సభ్యులతో వినాయక నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డిపాల్గొని ఆమె మాట్లాడారు.... వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఆమె అన్నారు. పోలీస్ సిబ్బందికి వినాయక మండపల సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిపట్ల చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఆదిభట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి, జ్యోతి రెడ్డి, బడంగ్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి గూడెం ఇంద్రసేన, నిమ్మల శ్రీకాంత్, ఎస్ ఐ రాజు, వినాయక మండపల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు విధానం

● గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి ● జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్03)ః భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు విధానమని,గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాల ఏర్పాటు సమాచారం ఆన్లైన్ లో పొందుపరిచి పోలీసుస్టేషన్ల లో సమాచారం ఇవ్వాలని అందుకోసం తమ తమ కంప్యూటర్ లు , మొబైల్ ఫోన్స్ నందు ఆన్లైన్ అప్లై చేసుకోవాలన్నారు.గణేష్ మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి నిమిత్తం policeportal.tspolice.gov.in ఈ లింకు ద్వారా సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వినాయక మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.మండపం ఏర్పాటు చేసే సమయంలో షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించి పలు జాగ్రతలు పాటించాలన్నారు.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి మరియు తమ పరిధిలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ లు కల్గి ఉండాలని తెలిపారు.మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయాలన్నారు.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్లు ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.
గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలన్నారు. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపాలలో పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారన్నారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 సమాచారం అందించాలని సూచించారు.

# నిర్మాణంలో ఉన్న ప్లై ఓవర్ బ్రిడ్జ్ పనులను వేగవంతం చేయాలి

● రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరి చందన


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్అండ్‌బి ప్రత్యేక కార్యద ర్శి హరిచందన.


వికారాబాద్‌లో ప్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఆర్అండ్‌బి ప్రత్యేక కార్యద ర్శి హరిచందన.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్03)ఃజిల్లాలో చేపడుతున్న ప్లై ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరి చందన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో చేపడుతున్న ప్లై ఓవర్ వే బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆర్అండ్‌బి అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....., జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్లైఓవర్ బ్రిడ్జిలు, రోడ్ల పనులను వేగవంతం చేసి మూడు మాసాలలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవలకు తావు లేకుండా నాణ్యతను పాటించాలని అధికారులకు సూచించారు. నిర్మాణాలు చేపడుతున్న పనుల వివరాలను ఎప్పటికప్పుడు నివేదిక లు సమర్పించాలని ఆమె అధికారులు ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్య ంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టాలని ఆమె తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిపై సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముందుగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో 96 కోట్ల వ్యయంతో చేపడుతున్న ప్లై ఓవర్ బ్రిడ్జ పనులను కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ వసంత నాయక్, ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

● వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 03)ఃవిద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం యంగ్ ఓరేటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంత్ర, శిక్షా లోకం, భారత్ దేకో, అలోకిత్ సంస్థలు పాల్గొని మండల రిసోర్స్ పర్సన్ లు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాల బోధనతో పాటు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల్లో మాతృభాషతో పాటు ఆంగ్లంలో కూడా మాట్లాడగలుగుతామనే విశ్వసాన్ని పెంపొందించాలని తెలిపారు. వారంలో రెండు రోజులు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యం పై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ఆయన సూచించారు. బోధించే సబ్జెక్టు పై ఉపాధ్యాయులకు పూర్తి పట్టు ఉన్నప్పుడే విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని ప్రదర్శింపజేయాలని ఆయన తెలిపారు. చిత్ర, సంభాషణతో పాటు వివిధ అంశాలతో పిల్లల్లో ఎలాంటి భయం లేకుండా ఇంగ్లీషులో మాట్లాడే విధంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. యంగ్ ఓరేటర్స్ క్లబ్ నిర్వహిస్తున్న వర్క్ షాపు ఉపాధ్యాయులకు ఎంతగానో దోదపడుతుందని తెలిపారు.ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, నిర్వాహక ముఖ్యులు పవిత్ర, అభిజిత్ లతో సంస్థల సభ్యులు నిక్షిత్, మొహవిన్, యాన్సీ, ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.


వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు.

## వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై అబ్దుల్ రవూఫ్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 3): వినాయక ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బొంరాస్‌పేట్ ఎస్సై అబ్దుల్‌రవూఫ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, రాజకీయ పార్టీల నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పండగలను సోదరభావంతో శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు

### స్వచ్ఛందంగా సొంత డబ్బులతో రోడ్డును బాగు చేయించిన తండావాసి



అధ్వానంగా మారిన రోడ్డుపై మొరం వేసి జేసీబీతో చదును చేస్తున్న దృశ్యం

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 3): ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో కొడంగల్ మండలంలోని పోచమ్మతండా నుంచి మైసమ్మతండాకు వెళ్లే రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, తండావాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలిపినా పట్టించుకోలేదని తండావాసులు ఆరోపించారు. దీంతో మైసమ్మతండాకు చెందిన హన్మ్యానాయక్ తన సొంత డబ్బులతో అధ్వానంగా మారిన 3 కిలో మీటర్ల మేర రోడ్డుపై మంగళవారం మొరం వేయించి జేసీబీతో చదును చేయించారు.

## హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హై డ్రామా

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు పి. అశోక్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): రైతు రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను పక్కదారి పట్టించడానికి హైడ్రాను తెరపైకి తెచ్చారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పడిగళ్ల అశోక్ అన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు హైడ్రాను స్వాగతిస్తున్నాయి కానీ భవనాలు కూల్చడమే కాదు అప్పుడు అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఊసు లేదుఅమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు జాడలేవు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో 2 లక్షల పెళ్లిలు జరిగినాయికానీ ఇప్పటికీ తులం బంగారం ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ భృతి కనుమరుగు, వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్, మైనార్టీ డిక్లరేషన్ ఇలా కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన డిక్లరేషన్ లను పక్కదారి పట్టించడానికి హైడ్రా పేరుతో పెద్ద ఐ డ్రామా నడుస్తుందన్నారు.

## శ్రావణ మాసం సమాప్తి పూజలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): శ్రావణ మాసం సమాప్తి పూజలలో అన్నదాన కార్యక్రమంలో అల్లాపూర్ హనుమాన్ దేవాలయము కరణ్ కోట్‌లోని మారెమ్మ గుడి సాయి పూర్ లోని హనుమాన్ మందిరంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డైరెక్టర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు చైర్మన్ బాల్ రెడ్డిని డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు.

## తాండూరు టౌన్‌లో నేడే శాంతి కమిటి ముఖ్య సమావేశం

- హాజరు కానున్న ఎస్పీ, డీఎస్పీ
- టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి




నేడే శాంతి కమిటి సామావేశం

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03): తాండూరు పట్టణ సమిపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల దుర్గా గ్రాండ్ హోటల్ లో నేడు బుదవారం నాడు తాండూరు టౌన్ శాంతి కమిటి సమవేశం జరుగనుంది తాండూరు పోలీస్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగనుంది నేడు మధ్యాహ్నం రెండు గంటలకు ఈ సమావేశం జరుగనుంది తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది అని తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి హాజరు కానున్న రని ఆయన చెప్పారు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ ఫిష్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సమావేశం కు సబ్ డివిజన్ కు సంబంధించి న పోలీస్ లు, వివిధ శాఖల అధికారులు, మున్సిపాలిటీ యంత్రాంగం, హిందూ ఉత్సవ కమిటీ, బజరంగదల్, హిందూ వాహిని, ఆర్ ఎస్ ఎస్, వివిధ పార్టీల నేతలు,తదితరులు హాజరు కావాలి అని సిఐ సంతోష్ కుమార్ కోరారు.

## ఘనంగా గణేష్ ఆగమన్



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 03):
వినాయక నవరాత్రులు దగ్గర పడుతుండడంతో మణికొండ మున్సిపల్‌లోని మణికొండ సెక్రటరీ కాలనీ గోల్డెన్ టెంపుల్ వెనుక ఉన్న జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక ప్రతిమను మండపానికి తీసుక వస్తూ ఘనంగా గణేష్ ఆగమణ్ స్వాగత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సంగం శ్రీకాంత్ పాల్గొని స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెవై సభ్యులు మహారాన సతీష్, పవన్, మళ్లపురం శ్రీనివాస్, మహేష్ యాదవ్, శివముదిరాజ్, ఉసేన్, తిరుపతి, రుద్రపాటి ఉదయ్, గోపి సాగర్, శ్రీనివాస్ ఎల్లాస్వామి, విజయ ముదిరాజ్, శివ, లింగం, వెంకట్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ బాక్స్ వితరణ



సౌండ్ బాక్స్ పంపిణీ చేస్తున్న దామోదర్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు గత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి సౌండ్ బాక్స్ ను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధకి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పాఠశాల చైర్మన్ బంగారు మాధవి, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తనవంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శేరి రాంరెడ్డి, మర్పల్లి విజయేందర్ రెడ్డి, అనెమోని గోపాల్, అశోక్, కుమ్మరి జంగయ్య, ఆంజనేయులు, కె.మల్లేష్,బి శ్రీనివాస్, బుగ్గయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- బషీరాబాద్ ఎస్ఐ గఫార్ వెల్లడి



మాట్లాడుతున్న ఎస్ఐ గఫార్

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03):
మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ గఫార్ సూచించారు. మంగళవారం పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ గఫార్ ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి పండుగను భక్తి శ్రద్ధతో ప్రశాంత వాతావరణంలో జరుకోవాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, హిందూ ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 3):
బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో 8 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు హాజీబాబా, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దశరథ్‌యాదవ్, సీనియర్ నాయకులు శామయ్యయాదవ్, బాబుమీయ, సత్తయ్య, మంతటి వెంకటేశ్, నార్యానాయక్, రవీందర్‌రెడ్డి, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ★మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 03): గత మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి అండ్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాకాలం ప్రభాలే సీజనల్ వ్యాధుల గురించి పారిశుద్ధ్య కార్మికులకు అదేవిధంగా ఓటర్ జాబితా నియమ నిబంధనాల ప్రకారంగా నిర్ధారించాలని (బి ఎల్ ఓ) బూతు లెవల్ అధికారుల సూపర్వైజర్లకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... యావత్ మీర్పేట్ ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేయాలని ఆయన తెలిపారు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశా వర్కర్లు కార్యాలయ పారిశుధ్య సిబ్బంది తగు సూచనలు చేశారు. రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మీర్పేట్ పట్టణ బూతు లెవెల్ అధికారులు సూపర్వైజర్లకు ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితా రూల్స్ ప్రకారంగా నిర్ధారించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరాదేవి, మీర్పేట్ ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ పారిశుద్ధ కార్మికులు సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేస్తుంది

## – కలకొండ తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం వరకు గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేస్తూ అన్నదాతల కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్‌కిసాన్‌సెల్ అధ్యక్షులు, కలకొండ తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు కేవలం నెలరోజుల వ్యవధిలో మూడు విడతలుగా 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిందని, ఇంకను రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డుల్లో తప్పిదాలు, రేషన్‌కార్డులు లేని రైతులకు రుణమాఫీ వర్తించకపోవడాన్ని ప్రభుత్వం గుర్తించి వ్యవసాయశాఖ ద్వారా ఆయా రైతులకు రుణమాఫీ వర్తింపజేసేందుకు స్పెషల్ డ్రైవ్‌తో వివరాలు సేకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా చేపట్టిన రుణమాఫీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కలకొండ, చంద్రాయన్‌పల్లి, అవురుపల్లి గ్రామపంచాయతిల ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా రుణమాఫీ వర్తించని రైతుల నుండి అవసరమైన ధృవపత్రాలు సేకరించి ప్రభుత్వం ద్వారా రూపొందించిన ప్రత్యేక యాప్‌లో రైతు కుటుంబీకుల ఫోటోలు పొందుపర్చారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్



ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి తాజా మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి హాజరై రుణమాఫీ వర్తించని రైతులకు స్పెషల్ డ్రైవ్ గురించి వివరించారు. అదే విధంగా మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి, అవురుపల్లి గ్రామపంచాయతిలలో ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు కసిరెడ్డి యాదిరెడ్డి, బాలమోని అలివేలు హరిమోహన్‌గౌడ్, స్థానికులతో కలిసి ఏఓ అరుణకుమారి, ఏఇఓలు రుణమాఫీ వర్తించని రైతుల నుండి దరకాస్తులు సేకరించారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో వివిధ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణాధికారులు రాజేష్‌నాయక్, జోత్స్న, వాహినీ, భార్గవి, ప్రియాంక, యూత్ కాంగ్రెస్ నాయకులు పులి కృష్ణ, రైతులు రాములు, గోరంట్ల పర్వతాలు, సబావట్ లక్ష్మణ్, రాజేందర్ రెడ్డి, సర్వయ్య, నరేందర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేసి ఉదారతను చాటిన జనసేన నాయకుడు మనీష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : అభాగ్యులకు జనసేన పార్టీ ఎప్పుడు ఆదుకుంటుందని ఆ పార్టీ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నాయకుడు మనీష్‌గౌడ్ అన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రోడ్లపై ఉండే అభాగ్యులకు తన వంతుగా రెయిన్‌కోట్లను మనీష్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లపై తడుస్తూ వణుకుతూ దిక్కు లేకుండా ఉన్న వారిని గుర్తించి తన వంతు సహాయంగా రెయిన్‌కోట్లు పంపిణీ చేస్తున్నానన్నారు. ఇవే కాకుండా గతంలోనూ జనసేన పార్టీ తరపున తన వంతుగా సామాన్యులకు, అభాగ్యులకు అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తుచేశారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల మాజీ ప్రధాన కార్యదర్శికి తుమ్మేటి పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతాపార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, బ్రాహ్మణపల్లి శక్తికేంద్రాల ఇంచార్జ్ ఎమ్మె శ్రీశైలం గతకొంత కాలంగా అపెండిసైటీస్‌తో బాధపడుతూ ఆగస్టు 31న హైద్రాబాద్ ఎల్‌బినగర్‌లోని శ్రీకర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈమేరకు విషయం తెలుసుకున్న బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కిసాన్‌మోర్చా మెదక్ జిల్లా ఇంచార్జ్ తుమ్మేటి వెంకట్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఎన్నం శేఖర్‌రెడ్డి, తల్లోజు ఆచారి మిత్రమండలి నాయకులు పరమేష్ తదితరులు శ్రీకర్ ఆసుపత్రికి చేరుకొని శ్రీశైలంను పరామర్శించినట్లు తెలిపారు. అదే విధంగా శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి పొందుతున్న బిజెపి మండల మాజీ ప్రధాన కార్యదర్శిని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గౌని మల్లేష్‌గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల బిజెపి మోర్చాల నాయకులు, మిత్రులు ఫోన్‌ద్వారా పరామర్శించారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : హిమాయత్‌సాగర్ చెరువును సందర్శించడానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

## గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):గృహిణి అదృశ్యమైన ఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం. ఒడిశా రాష్ట్రానికి చెందిన షేక్ సూరజ్ అతని భార్య నీరున్ నేసన్ బీబీ(23) తో కలిసి తుక్కుగూడలో నివాసం ఉంటున్నారు. వారి దాంపత్య జీవితంలో గొడవపడి ఒక నెల క్రితం అతని భార్య ఒడిశాకు వెళ్ళింది. గత నెల 31న తన భార్య,బావమరిది ఎస్.కె సికిందర్ ఒడిశా నుంచి తుక్కుగూడకు వచ్చి అతని వద్దే ఉంటున్నారు. ఈనెల 1న సాధారణంగా షేక్ సూరజ్ అతని బావమరిది తో కలిసి వికోరి హోటల్లో పనికి వెళ్లారు. ఆ సమయంలో అతని భార్య ఇంట్లో ఒంటరిగా ఉంది. అదే రోజు మధ్యాహ్నం షేక్ సూరజ్ ఇంటికి వచ్చి చూడగా అతని భార్య ఇంట్లో కనిపించలేదు. దీంతో అతను ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాల బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. అయితే అంతకుముందు ఆమె మీర్ మెరువాన్ అనే వ్యక్తితో ఒడిశా రాష్ట్రానికి వెళ్లిందని, తన భార్యను అతనే తీసుకెళ్లి ఉండవచ్చునని పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# షాహిన్ నగర్‌లో పోలీసుల నాకాబంది





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):బాలాపూర్ పరిసర ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి పేర్కొన్నారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి షాహినగర్ విఐపి స్కూల్ పరిసర ప్రాంతాలలో మంగళవారం డిసిపి సునీత రెడ్డి,మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి సారధ్యంలో బాలాపూర్ ఇన్స్పెక్టర్ భూపతి, ఎస్సైలు, పోలీసు సిబ్బందితో కలిసి మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నాకాబంది నిర్వహించారు. అందులో భాగంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, హెల్మెట్ లేని వాహనాలు, టూ వీలర్ 114, ఆటోలు 35, ఫోర్ వీలర్ కార్లు 20, మొత్తం 169 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులో 7 బైకులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా డిసిపి సునీత రెడ్డి మాట్లాడుతూ. అనుమానిత వ్యక్తులతో పాటు అసాంఘిక శక్తులను కట్టడి చేసేందుకే లాకాబంది నిర్వహించినట్టు తెలిపారు. వాహనదారులు నడిపే వాహనానికి నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని సూచించారు. వాహనాలకు తప్పుడు నెంబర్ ప్లేట్లు ఉపయోగించిన కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా వ్యక్తులు అనుమానితంగా కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## గండిపేట్ జలాశయానికి ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : గండిపేట్ జలాశయంలో గంగమ్మ తల్లికి నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్ జీ.శివారెడ్డి, నాయకులు గోపాల గణేష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జలమండలి అధికారి రవీందర్‌రెడ్డితో కలిసి నీటి ఉధృతిని పరిశీలించారు. గండిపేట్ జలాయశం పూర్తి స్థాయిలో నిండుకోవడానికి ఇంకా నాలుగు అడుగుల మేరకు నీరు చేరాలని, ఇన్‌ఫ్లో ప్రస్తుతం 500 క్యూసెక్కుల వరకు వస్తుందని అధికారులు తెలిపార ని వివరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. జలాయశం పూర్తిగా నిండిన తరువాత గేట్లను ఎత్తే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## దాసర్లపల్లిలో వైభవంగా రేణుక ఎల్లమ్మతల్లి బోనాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 03): కందుకూరు మండలం దాసర్లపల్లిలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు వైభవంగా నిర్వహించారు. బోనాలను పురస్కరించుకుని మంగళవారం మహిళలుభక్తి శ్రద్దలతో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాండ్ర ఇందిరా దేవేందర్, మాజీ సర్పంచ్ బాలమణి అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.